## 13 వరకు రైతుబీమా దరఖాస్తు చేసుకోవాలి

కంగ్టి, ఆగస్టు 9, ప్రభాతవార్త:

5.6.2025 నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు, కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాహోల్డర్ల వివరాలు ఆధారంగా పాత/కొత్త అర్హులైన రైతుల బీమాపునరుద్ధరణ/నమోదు జరుగుతుందని సహాయ వ్యవసాయసంచాలకులు నూతన్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18నుండి 59సంవత్సరాల వయస్సు(పుట్టిన తేదీ 14.08.1966నుండి 14.08.2007వరకు, రెండుతేదీలు కలుపుకొని) ఉన్నవారు మాత్రమే అర్హులు అని, నమోదు కోసం రైతు తప్పక ఉపత్రాలు ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకురావాలి. రైతు ఆధార్‌కార్డు, భూమిపట్టా పాస్‌బుక్, నామినీ ఆధార్‌కార్డు, రైతుబీమా ఎన్‌రోల్‌మెంట్ ఫామ్, రైతు తప్పక హాజరుకావలెను. (వాట్సప్‌ద్వారా కాని ఇతరవ్యక్తులద్వారా కాని డాక్యుమెంట్ పంపుతామంటే కుదరదన్నారు. రైతు తప్పనిసరిగా వచ్చి సంతకం చేయాలన్నారు. భూమి కలిగి ఇంకా రైతుబీమా నమోదు చేయని రైతులవివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయి.

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## 11 నుంచి 26 వరకు జిల్లాలో సిటీ పోలీస్ యాక్టు అమలు: సిపి డా॥ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఈనెల 11 నుంచి 26 వరకు సిటీ పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని సిపి డాక్టర్ అనురాధ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. అలా నిర్వహించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. బందుల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే జిల్లాలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డిజె వినియోగిస్తే చట్టప్రకారం కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిఎంకు రాఖీకట్టిన కార్పొరేటర్ పుష్ప



సిఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

సోధర భావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి రామచంద్రాపురం కార్పోరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ రాఖీ కంటి నోటిని మిఠాయితో తీపి చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 12న ఫ్యాక్టరీల కమిటీ సమావేశం

-కర్మాగారాల ఉపప్రధాన అధికారి లక్ష్మీకుమారి

మెదక్ టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధ్యక్షతన మెదక్ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని హానికర కర్మాగారాల కమిటీసభ్యులతోకలిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు కర్మాగారాల ఉపప్రధాన అధికారి లక్ష్మీకుమారి ఒకప్రకటనలో తెలిపారు. సమావేశం ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి కమిటీసభ్యులు డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ మెదక్, జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, మెదక్ జిల్లా పర్యావరణ ఇంజినీర్, జిల్లా ఫైర్ ఆఫీసర్, అగ్నిమాపకశాఖ హాజరయ్యారు. ఈకమిటీకి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్లు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు.

## దామోదర్, వివేక్‌లను విమర్శిస్తే ఖబడ్దార్..

-కలెక్టర్‌తో కాళ్లు మొక్కించుకున్న చరిత్ర బిఆర్‌ఎస్ పార్టీదే..




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు

నర్సాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు చెప్పినట్లు, రాజకీయ ఉనికికోసమే కీలుబొమ్మలా ఆడుతూ కాంగ్రెస్ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఖబర్దార్ అంటూ కాంగ్రెస్‌నేతలు మండిపడ్డారు. శనివారం నర్సాపూర్ పట్టణములోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినీరెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 7న మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు. రాజకీయంగా పబ్బంగడుపుకోవడానికే హరీష్‌రావు మొసలికన్నీరు కారుస్తున్నారని, గత ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా రైతులపై దాడులుచేసిన చరిత్ర మరిచిపోయి ఇప్పుడు రైతులపై కపటప్రేమ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి ముడుపుల మూటతో వచ్చి రెండుసార్లు ఎంపిగా, మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపొందినా ప్రజల్లో గుర్తింపులేదని, తన ఉనికి కోసమే టిఆర్‌ఎస్ పార్టీలో డఫేదార్ పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ నాయకులు, కలెక్టర్లపై నోరు పారేసుకుంటే తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. టిఆర్‌ఎస్ పాలనలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో కాలు మొక్కించుకున్న చరిత్ర టిఆర్‌ఎస్ పార్టీదే కదా అని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట అని చెప్పుకుంటున్న టిఆర్‌ఎస్ నాయకులు జాగృతి అధ్యక్షురాలు కవిత తన అన్న కెటిఆర్‌కు రాఖీ కడుతుందేమోనన్నభయంతో విమానం ఎక్కి పరారైనవిషయం గుర్తుంచుకోవాలన్నారు. గతపాలనలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెల్లిస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని అన్నారు. ఇకనుండి టిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా తగుమూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. పిఎసిఎస్‌చైర్మన్లు మాచునూరి రాజుయాదవ్, చింతల వెంకట్రాం రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, మాజీ జెడ్పిటి శ్రీనివాస్‌గుప్తా, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు రిజ్వాన్ రసన్ ఇలియాస్ ఖాన్, హరీష్‌వర్ధన్, మల్లేష్‌గౌడ్, రాము, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట నర్సారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



నర్సారెడ్డిని అరెస్ట్ చేయాలని మాట్లాడుతున్న డిబిఎఫ్ శంకర్

కొండపాక, అగస్టు 9, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్‌పై దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిని వెంటనే అరెస్ట్‌చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి లింగుపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దాడికి గురయిన కొమ్ము విజయ్‌కుమార్‌ను కొండపాకలోని ఆయన నివాసంలో కలిసి దాడి జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బహిరంగంగా కులంపేరుతో దూషించి, దాడిచేయడం తగదన్నారు. దాడిపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంకింద కేసు నమోదు చేసినప్పటికీ విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. దళితుడైన విజయ్‌కుమార్‌పై దాడిచేసిన నర్సారెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల్లో ఎస్సీ,ఎస్టీ,బిసి నాయకులను బలిపశువులను చేయవద్దని కోరారు. నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మరో వ్యక్తిని దూషించి దాడి చేయాగలడా అని అయన ప్రశ్నించారు. లోకసభాపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం పోరాటం చేస్తున్నమని చెపుతున్న పార్టీలో దళిత నేతలను హత్య చేయడం, దాడిచేయడం సిగ్గుచేటని లింగుపల్లి శంకర్ అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-కెజిబివి విద్యార్థులను ఉత్తమఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

టేక్మాల్ ఆగస్టు 9 ప్రభాతవార్త:


ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంతమంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పనిచేయాలని హితవు పలికారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్‌రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్‌రూమ్‌లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం టేక్మాల్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టరుకు రాఖీ కట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సోదర భావానికి రాఖీ పండుగ ప్రతీక అని అన్నారు. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తోందన్నారు.



ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## సౌరవిద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

☛ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

మెదక్ టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, రెడ్‌కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్‌పై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడండి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా, నిరంతర విద్యుత్‌తో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. ఆయన శనివారం సాయంత్రం పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ సబ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా విద్యుత్ సరఫరా, నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరాతీశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతాచర్యలు మొదలైనవాటిని పరిశీలించారు. అంతేకాకుండా, సబ్‌స్టేషన్‌లోని సాంకేతికపరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలుచేశారు. సబ్‌స్టేషన్‌లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సూచనలు,సలహాలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



మిన్పూర్ సబ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీచేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## భీంరా గ్రామ సమస్యలు పరిష్కరించాలి

-సిపిఎం నాయకులు సతీష్



రోడ్ల సమస్యలను వివరిస్తున్న సిపిఎం నాయకులు

కంగ్టి, ఆగస్టు 9, ప్రభాతవార్త:

కంగ్టి మండలం భీంరా గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నారాయణఖేడ్ డివిజన్ నాయకులు సతీష్ మాట్లాడుతూ... కంగ్టి మండలం భీంరా గ్రామంలో స్కూల్ రోడ్డు గత సంవత్సరంలో శాంక్షన్ అయింది. ఇప్పటివరకు సగం రోడ్డు వేసి సగం వేయకుండానే ఆపేశారు. అదేవిధంగా గ్రామాల్లోని అన్నిగల్లీలకు రోడ్లుకూడా శాంక్షన్ అయ్యాయి. కాని ఇప్పటి వరకు రోడ్లు వేయకపోవడంతో చిన్నపాటి వర్షానికి రోడ్డు బురదమయం కావడంతో ప్రజలు నడుచుకుంటూ వెళ్తే కూడా జారిపడే ప్రమాదాలు ఉన్నాయి. అలాగే టూవీలర్‌తో రోడ్డు మీదకి రావాలంటే ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి భీంరా గ్రామంలో ఉందని అన్నారు. రోడ్లతో మోరీలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు, మోరీలు మాత్రమే ఉన్నవి. అవి పూర్తిగా నేలమట్టం కావడం జరిగింది. దీంతో వర్షం నీళ్లు అన్నీ వీధిలోని రోడ్డుమీదికి రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వీధులలో భారీగా పిచ్చిమొక్కలు పెరగడంతో దోమలు ఎక్కువగా పెరిగిపోతున్నాయి. దీంతో దోమలకాటుకు ప్రజలు రోగాలపాలు అవుతు న్నారు. అలాగే వీధిలైట్లులేక రాత్రి సమయంలో గ్రామస్థులు బయటికి రావాలంటే విషపురుగులకు భయ పడాల్సి వస్తుందని అన్నారు. కావున ఈ సమస్యలు వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు భద్రత కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు సంతోష్, పండరి, సచిన్, మారెప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు వివరాలను అందిస్తాం

-జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం హైదారాబాద్ నుంచి ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్‌కో సిఎండి, ఎస్‌పిడిసిఎల్ సిఎండి, సింగరేణి కాలరీస్ సిఎండిలలో కలిసి శనివారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వస్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని వివరించారు. కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ యూనిట్ చుట్టూ ఫెన్సింగ్ వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హైమావతి కోరారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ హైమావతి

## భూమి రిజిస్ట్రేషన్ చేసివ్వలేదని రైతు ఆత్మహత్య

రాయపోల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

భూమి కొనుగోలు చేసినప్పటికీ ఆభూమి అమ్మినవారు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో మనస్తాపంచెంది రైతు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాయపోల్ మండలపరిధిలోని మంతూర్‌గ్రామంలో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంతూర్‌గ్రామానికి చెందిన చెలిమెల మల్లేశం(49) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 10సంవత్సరాల క్రితం అదేగ్రామానికి చెందిన రిమ్మనగూడ బొందవ్వ వద్ద రెండు ఎకరాల 12గుంటల భూమిని కొనుగోలు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ఆభూమిని రిజిస్ట్రేషన్ చేయడంలేదు. ఇదే విషయం గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడిచ్చినప్పటికీ కూడా బొందవ్వ వాళ్లు భూమి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈభూమి తమపేరు మీద రిజిస్ట్రేషన్‌చేయకుండా తుప్పతి దుర్గయ్య, తుప్పతి స్వామి, కందూరి బుచ్చవ్వ ఈముగ్గురు వ్యక్తులు అడ్డుపడుతున్నారు. మల్లేశం ఇదేవిషయం తరచూ కుటుంబసభ్యులతో చెప్పుకుంటూ బాధపడుతుండేవాడు. ఇంకా ఎన్నిరోజులైనా ఆభూమిని నాకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వరని తీవ్ర మనోవేదనచెంది శుక్రవారం కుటుంబసభ్యులు వ్యవసాయపనులకు వెళ్లిన తరువాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు చికిత్సనిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుని భార్య చెలిమెల లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ మానస తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 9, ప్రభాతవార్త:

ఓవ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందిన ఘటన రామాయంపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన లంబాడి విట్టల్ కూరగాయల వ్యాపారంచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసగా మారి, మూడురోజుల క్రితం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నం చేసుకున్నాడు. చికిత్సపొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చిలిపిచెడ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన బోయిని కిష్టయ్య(65) ఈనెల 8వ తేదీన పత్తి పొలానికి మందుకొట్టడానికి వెళ్లాడు. అదేరోజు మధ్యాహ్నం గ్రామంలో మద్యం తాగగా బేర్ల కిష్టయ్య అనేవ్యక్తి బోయిని కిష్టయ్యను గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ముందు కల్వర్టుపైన దించి వెళ్లాడు. సాయంత్రానికి అటుగా వెళ్లిన బోయిని నాగరాజు, బోయిని కిష్టయ్యను చూసి వెంటనే లేపే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే మృతిచెందడంతో మృతుడి భార్య బోయిని లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చిలిపిచెడ్ పోలీసులు తెలిపారు.

## ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



సింగూరుప్రాజెక్టును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

పుల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

సింగూరు ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సింగూరు ప్రాజెక్టు ప్రమాదంలో పడిందన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శుక్రవారం బిఆర్‌ఎస్ నియోజకవర్గ నేత పట్లోళ్ల జైపాల్‌రెడ్డితో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు అంతర్భాగంలో ధ్వంసమైన రివిట్మెంట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దెబ్బతిన్న ఆనకట్టకు వెంటనే మరమ్మతుపనులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోతేనే రాద్ధాంతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగూరు ప్రాజెక్టు భద్రతను గాలికొదిలేయడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, సింగూరు మాజీ సర్పంచ్ రాజాగౌడ్, చిట్టెపు వీరారెడ్డి పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఏర్పాటుతో యువతలో ఉత్సాహం

అల్లాదుర్గం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయంతో యువతలో ఉత్సాహం ఉరకలేస్తోంది. గ్రామంలో ఏర్పాటుచేసుకున్న గ్రంథాలయంలో దాతలసహకారంతో పలురకాలు పుస్తకాలను ఏర్పాటుచేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు, యువత, రైతులు, విద్యావంతులు నిత్యం చదువుకుంటూ జ్ఞానాన్ని పొందుతున్నారు. ఈగ్రంథాలయానికి గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాలైన దాదాయపల్లి, గడిపెద్దాపూర్ గిరిజనతండాలవారు పుస్తకాలనుపఠిస్తున్నారు. శనివారం గ్రంథాలయంలో జాతీయపుస్తకప్రేమికులదినోత్సవాన్ని పాఠకులు జరుపుకున్నారు.

## అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

వార్డు 4 పికెట్ లోని సంతోషిమాత దేవాలయంలో శనివారం అమ్మవారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జనులందరూ అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బన్సీలా ల్ పేట డివిజన్‌లోని గాంధీనగర్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాల యం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సాయిబాబాకు పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శాంతి కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరీసోదరుల ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

**-హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రక్ష బంధన్ పండుగ సోదరి సోదరుల ప్రేమ, ఆత్మీయతకు , అనురాగానికి ప్రతీక అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఒక సోదరి తన సోదరునికి రాఖీ కట్టి తన సంతోషాన్ని పంచుకోగా సోదరుడు ఎల్లవేళలా తన సోదరికి అండగా ఉంటానని సంకల్పం తీసుకుంటాడని పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రామ్‌నగర్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులు పారిశుధ్య కార్మికులై, శ్రేయోభిలాషులతో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మనవరాళ్లు జశోదర, వేదాంషి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు, శ్రేయో భిలాషులు దత్తాత్రేయకు రాఖీ కట్టారు. దత్తాత్రేయ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు మన వీధుల్ని, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ మన ఆరోగ్యాన్ని సంరక్షి స్తున్నారని, అటువంటి వారిని మన కుటుంబ సభ్యులుగా చూడాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని అన్నారు. రక్షాబంధన్ కేవలం ఒకపండుగ మాత్రమే కాదని, అది మన కుటుంబ బంధాలను మరింత మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సోదరీమణులు కూడా పాల్గొనడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని బండారు దత్తాత్రేయ గారు పేర్కొన్నారు.

## దానంను అభినందించిన నాగభూషణం,కృష్ణగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు కలుసుకొని అభినందించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ తోలుపునూరి కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు దానం నాగేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఉన్నతమైన సమాజ నిర్మాణానికి కళలు దోహదం

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

కళల ద్వారా ఉన్నతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో శ్రీ రాఘవ కూచిపూడి నృత్య, సంగీత కళానిలయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సాయి శరణ్య, సాయి శ్రావ్య అన్నారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరా య గానసభలో సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షతన వైభవంగా జరిగిం ది. కళలకుకాణాచి అయిన ప్రకాశం జిల్లా ఒంగోలు వేదికగా తమ కళా సంస్థను ఏర్పాటు చేసి శాస్త్రీయ సంగీతాన్ని, కూచిపూడి నృత్యాన్ని చిన్నతనం నుంచి నేర్పించడం ద్వారా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగడమే కాకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు సంగీతం, నృత్యం తోడ్పడతాయన్నారు. తమ కళాకారుల ప్రతిభను రెండు తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా నుండి సినీ రంగంలో ప్రవేశించి మాటలు రచయితగా మరుధూరి రాజా, సంగీత దర్శకులుగా సాయి కార్తీక్ ప్రవేశించి ఉన్నత స్థాయికి చేరిన సందర్భంగా, నాటక రంగ గురువులు చిట్టా శివప్రసాద్, కూచిపూడి నృత్య గురువులు ఎస్వి శివకుమారి లను సత్కరించారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది కళాకారులు కూచిపూడి నృత్యం, శాస్త్రీయ సంగీతంలో ప్రేక్షకులను అలరించారు. ముందుగా నటరాజ స్వామికి పూజ జరిపించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు, జస్వంత్, సుమంత్, కరవది నాగలక్ష్మి ్మ కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు.

## రేపు పెన్షన్‌దారుల 'మహాధర్నా'

**సైఫాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 11వ తేదీన ఇందిరాపార్కు వద్ద 'మహా ధర్నా' నిర్వహిస్తున్నామని సోషల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరత్ సత్యనారాయణ, ఎం.శ్రీనివాసమూర్తి తెలిపారు. ప్రభుత్వం పెన్షన్‌దారులకు నగదు రహిత చికిత్స విధా నాన్ని ఏర్పరిచి తక్షణమే అమలు చేయాల ని, 2024 ఏప్రిల్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన పెన్షన్‌దారులందరికి బెనిఫిట్స్ చెలి ్లంచాలని, పెన్షనర్లకు ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని, ఐదు విడ తల కరువు భత్యాన్ని విడుదల చేయాలని, 2వ వేతన సంఘంను వెంటనే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్‌దారులు సభలు, సమావేశా లు, వేడుకలు నిర్వహించుకోవడానికి వీలుగా 'పెన్షనర్స్ భవన్' ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మహాధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెన్షనర్స్, ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలోని పెన్షన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ బాలగౌని బాలరాజ్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ అని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ అన్నారు. 40 ప్రతిపాదనలతో మండల్ కమీషన్ సమర్పించిన తర్వాత 1990 ఆగస్టు 7న కమీషన్ సిఫార్సులలో భాగంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన రోజు అని అందుకే నేడు మండల్ డేగా దేశంలో ఓబీసీలు అందరు జరుపుకుంటారని తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఫ్రంట్ రాష్ట్ర నాయకులు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణగౌడ్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్, పండుగ సాయన్నలకు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనగణనలో కులగణన చేసి ఓబీసీలకు, విద్యా, ఉద్యోగ, చట్ట సభల్లో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న దొరలు, భూస్వాములు, దేశముఖ్ దౌర్జన్యాలు, అంత్యాచారాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా విరోచితం గా పోరాడారని గుర్తు చేశారు. దోపిడిదారుల సంపదను కొల్లగొట్టి పేదలకు పంచిపెట్టిన ఘనత పండుగ సాయన్నకు దక్కుతుందన్నారు. పండుగ సాయన్న స్ఫూర్తితో బీసీలంతా ఏకమై బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాడతాం అన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు శేఖర్, బడే సాప్, సింగం నాగేశ్వర్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్ పాల్గొన్నారు.

## లలితసంగీత మాధుర్యం మరువలేనిది : వేణుగోపాలాచారి

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

లలితసంగీతానికి ఉన్న ప్రాముఖ్యత నేటికీ చెక్కుచెదరలేదు... దాని మాధుర్యం మరువలేనిదని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాజగానసభలో కళాసుబ్బారావు కళావేదికలో శనివారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము నిర్వహణలో లలిత సంగీత వైభవం పేరిట కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన ఈవిశ్లేషణాత్మక కార్యక్రమం జరిగింది.

# ఘనంగా రాఖీ పండుగ సంబురాలు



అత్తకు రాఖీ కడుతున్న విద్యార్థులు



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



నూతన జంజీరాలు ధారణ చేస్తున్న భక్తులు



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి

**సిద్దిపేటలో...**

**ప్రభాతవార్త ప్రతినిధి/మిర్‌దొడ్డి/కొమురవెల్లి/నంగునూరు ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీపండుగను జిల్లా్లలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. సుదూరప్రాంతాలనుండి సోదరులకు రాఖీకట్టడానికి అక్కాచెల్లెళ్లు రావడంతో ఇంటింటా పండగసందడి నెలకొంది. పట్టణంలో రాఖీలదుకాణాలు, స్వీటు హౌస్‌లు కిటకిటలాడాయి. సుదూరంలో ఉన్నవారు.. రావడం వీలులేనివారు పోస్టు ద్వారా, కొరియర్‌ల ద్వారా రాఖీలను అందించారు. రాఖీ పౌర్ణమితోపాటు శ్రావణ పౌర్ణమి కావడంతో గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని దేవాలయాల్లో శ్రావణపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

**బాలసదనంలో..**

సిద్దిపేటపట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలసదనంలో రాఖీ పండగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలసదనంలోని విద్యార్థులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)తో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులకు రాఖీలు కట్టారు. యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యువజనవిభాగం అధ్యక్షులు గయాజుద్దీన్ పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో మధు, హర్షద్‌హుస్సేన్, బాబా, రాజిరెడ్డి, ఫయాజ్, జఫర్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ సర్కారు...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాఖీపౌర్ణమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హరికృష్ణకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మి, సందీప్‌యాదవ్, అజమాత్, శ్రీనివాస్, రషద్, వనజ, పద్మ, భవాని, రేణుక, కవిత, సన, బిజాని, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

**మిర్‌దొడ్డిలో...**

శ్రావణమాసం శనివారం మిర్‌దొడ్డి మండల పరిధిలోని ఆయాగ్రామాల్లో రక్షాబంధన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయాగ్రామాల్లోని దేవాలయాలను సుందరంగా అలంకరించి మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. మండలంలోని ఆయాగ్రామాల్లో సోదరిలు, సోదరులకు రాఖీలుకట్టి కట్నకానుకలు అందుకున్నారు.

**కోహెడలో...**

కోహెడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సోదరిలు, సోదరులకు రాఖీలు కట్టి అనుబంధాన్ని పంచుకున్నారు. ఆయాగ్రామాల్లోని దేవాలయాల్లో మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

**కొమురవెల్లిలో...**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాగా శ్రీమల్లికార్జునస్వామివారికి జోగిని శ్యామల ప్రతియేటా మాదిరిగానే ఈయేడు స్వామివారికి బంగారురాఖీ కట్టారు.

**బెజ్జంకిలో...**

మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఊరూరా రాఖీ పూర్ణిమ వేడుకలు...**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పూర్ణిమ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణపూర్ణిమ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేకపూజలు, భజనలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు తోబుట్టువులకు రాఖీలతో రక్షాబంధన్ చేశారు.

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రక్షాబంధన్ దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో స్నేహితులను కలుసుకుని ఒకరికొకరు రాఖీలుకట్టుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మనూర్‌లో...**

**మనూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రక్షాబంధన్‌వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**చౌటకూరులో...**

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రాఖీపండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, సంఘాలలో సైతం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రాఖీలు కట్టుకుని వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. మండలంలోని లక్ష్మీసాగర్, పోచంపల్లి, బొమ్మరెడ్డి గూడెం, సుల్తాన్‌పూర్, శివంపేట్ తదితర గ్రామాల్లోని రాఖీలదుకాణాల వద్ద ఆడపడుచులసందడి కానవచ్చింది.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండంలోని ఆయా గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 9,ప్రభాతవార్త:**

రాఖీ పండుగను చిన్నశంకరంపేట మండల వ్యాప్తంగా శనివారం సంతోషంగా జరుపుకున్నారు. రాఖీ దకాణాల వద్ద ప్రజల కోలాహలం నెలకోన్నది.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని గడిపెద్దాపూర్ ముస్లాపూర్, సిల్వర్, చేవెళ్ల, బహిరన్ దిబ్బ, కాయిదంపల్లి, రెడ్డిపల్లి, వెంకట్‌రావుపేట, అప్పాజీ పల్లి, ముప్పారం, మాందాపూర్ తదితర గ్రామాల్లో శనివారం రాఖీపండగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీభక్తమార్కండేయ మందిరంలో శుక్రవారం రాత్రి అంతా భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గద్దె వెంకటేశం దంపతులచే వేణుభట్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, పూజా కార్యక్రమాలు వైభవంగానిర్వహించారు. ఆర్యసమాజం ఈశ్వర్ మాస్టర్ ఆధ్వర్యంలో గాయత్రిహోమం నిర్వహించారు. హోమంలో పద్మశాలిసంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, గద్దె వెంకటేశం, బండారి సుదర్శన్, బండారి సుధీర్‌లు పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తమార్కండేయ పల్లకీసేవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలిసంఘం కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, దోమల పండరి, పగడ శ్రీనివాస్, బండారి సుదర్శన్, బండారి సుధీర్, కొప్పెర లక్ష్మణ్, సగ్గం శ్రీనివాస్, గుజ్జరి రాందాస్, అరిగే అంజన్న, దాసరి పండరి, వెంకటయ్య, యెన్నం ప్రకాష్, కర్దాస్ పవన్‌కుమార్, మాడిశెట్టి జగదీష్, చిప్పు సత్యనారాయణ, గద్దె వెంకటేశం, కొండా శివరాజ్, గుండ్ల మల్లయ్య, పండాల కృష్ణ, గాజుల రామలింగం, ఇంజమూరి మల్లేశం, గుంజోటి విజయ కుమార్, గడ్డం పాండు, కోస్గి ప్రభు, జట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

కొల్చారం మండలవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

**మునిపల్లిలో...**

**మునిపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మునిపల్లి మండలంలో రాఖీపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఖమ్మంపల్లి, మునిపల్లి, బుధేరా, కంకోల్, అంతారం, తాటిపల్లి, లింగంపల్లి, మల్లికార్జునపల్లి, బుస్సారెడ్డిపల్లి, మేళాసంగం, పెద్ద చెల్మెడ తదితర గ్రామాలకు వెళ్లడానికి ఆటోలు, బస్సులు మహిళలచే కిక్కిరిసిపోయాయి. మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లడానికి వారు ఇబ్బందులు ఎదుర్కోవడం కన్పించింది. ప్రయాణంలో ఇబ్బందులు ఎదురైనప్పటికీ వారు అన్నాతమ్ముళ్లతో ఆనందంగా రక్షాబంధన్ జరుపుకున్నారు.

**నూతన జంజీరాల ధారణ...**

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రక్షాబంధన్ సందర్భంగా శనివారం లోపలికోట శ్రీ హనుమాన్‌మందిరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో యజ్ఞోపవీతధారణ ఆలయమందిరం పంతులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జంజీరాలను వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, పోల పెద్ద సిద్ధిరాములు, గాజుల అశోక్, మునిపల్లి మధు, పద్మ గణేష్, పద్మ, మల్లేశం, పోల సురేష్, మినుపూరి లింగం, మినుపూరి శ్రీకాంత్, పోల సంగమేశ్వర్, పోల విజయ్, పోల నరేష్, తుల్జారాం, లోపలికోట కుల బాంధవులు, ఆలయకమిటీ, సభ్యులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీపండుగను శనివారం గజ్వేల్‌నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో, బస్టాండ్‌సమీపంలో ఉన్న దుకాణ సముదాయాల ముందు రాఖీదుకాణాలను ఏర్పాటుచేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గజ్వేల్‌లో బస్టాండ్ సరిగాలేకపోవడంతో బస్సులు రోడ్డుపైనే నిలుపడంతో ట్రాఫిక్‌జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుండి రాత్రి వరకు ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌జామ్ కాకుండా చర్యలు చేపట్టారు.

## 13లోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

జూన్ 5వ తారీఖు వరకు భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు, కమిషన్ ట్రైబెల్ వెల్ఫేర్‌నుంచి అందిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టా హోల్డర్లు రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌చారి తెలిపారు. 18 సంవత్సరాలనుంచి 59 సంవత్సరాల వయసుగల రైతులు (14-08-2007 నుంచి 14-08-1966) దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రైతులు తమ ఆధార్‌కార్డు, భూమి పట్టాపాసు పుస్తకం, నామిని ఆధార్‌కార్డు, రైతుబీమా ఎన్‌రోల్‌మెంట్ ఫామ్‌లతో రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతుబీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

**కంది, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

**మనూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్‌చౌహాన్ తెలిపారు.

**సిర్గాపూర్ ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.హరికృష్ణ తెలిపారు.

**న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ తెలిపారు.

### వైభవంగా మార్కండేయ మహాముని శివలింగ రధయాత్ర

**చార్మినార్, ఆగస్టు 9 ప్రభాతవార్త** : శ్రీమార్కండేయబాల భక్తసమాజం ఆధ్వర్యంలో శనివారం పాతబస్తీలో అత్యంత వైభవంగా శ్రీమార్కండేయ మహాముని శివలింగ (రధయాత్ర) ఊరేగింపు జరిగింది. సిప్లిగంజ్ నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో బహదూర్‌పుర మార్కండేయబాలభక్తసమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

గుండెపోటుతో మృతిచెందిన మండల పరిధిలోని కోర్పోలుగ్రామానికిచెందిన గ్రామపార్టీ అధ్యక్షులు చందాపురం శ్రీనివాస్‌ముదిరాజ్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శనివారం నివాళులర్పించారు. క్రాంతికిరణ్ శనివారం శ్రీనివాస్ నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. బిఆర్ఎస్‌నేత పట్లోళ్ల జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయకులు పట్లోళ్ల నరసింహారెడ్డి, యాదగిరిరెడ్డి, జీల మహేష్ ముదిరాజ్, దర్శన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, ప్రభురెడ్డి, కాంగ్రెస్‌నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, సార గోవర్ధన్‌ముదిరాజ్, నాగులపల్లి శ్రీహరి తదితరులు పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు.

## గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథం డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఈప్రపంచానికి రచయితలు, సృజనకారులు చూపులతేనే కాదు రచనలతోనూ కవి సమాజానికి ఇస్తారని, అలాంటిదే రచయిత శేషాచలపతిరావు కన్న ఒక అద్భుతమైన బాలిక, గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథమని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. ఇందులోని అంశాలన్నీ ప్రతీఒక్కరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో రచించి అందించారని, ముఖ్యంగా అలనాటి మహాభారతం నుండి ఇప్పటివరకు దైవము, ప్రకృతి వరకు సంబంధిత ఎన్నో అంశాలను స్పృశించారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మానుగ్ర శేషాచలపతిరావు రచించిన నైమిష గ్రంథావిష్కరణసభ ఘనంగా జరిగింది. ఇన్‌కంటాక్స్ శాఖ మాజీ చీఫ్ కమిషనర్ రాయసం వెంకటరామయ్య సభాధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంస్కృతికశాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ గౌరవ అతిథులు కె.భాస్కరరావు, డా.తటవర్తి రాజగోపబాలం, వారణాసి వెంకటకృష్ణమూర్తి, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి నైమిష గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈసందర్భంగా మామిడి హరికృష్ణ అద్భుత అజరామరమైన ప్రతీఒక్కరూ గుర్తించుకోదగ్గ గ్రంథమిదని కొనియాడారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడారు.

## కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతిపై అంతర్జాతీయ సదస్సు విజయవంతం

**నిజాంపేట్, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రగతినగర్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతిపై మూడు రోజులపాటు జరిగిన 6వ అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది.

సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఫ్రాన్స్‌లోని ఐఎంటి బిజినెస్ స్కూల్, అసోం కజిరంగా విశ్వవిద్యాలయం, మోహన్‌బాబు విశ్వవిద్యా లయం సంయుక్తంగా ఈసదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జెయూకేటీ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ డా. ఎ. గోవర్ధన్, ఇస్రో ప్యారవ్ సెంటర్ డైరెక్టర్ జ్ఞానగాంధీ వాసుదేవన్, అలాగే వెబైల్ యాప్స్ ఇండియా సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ మకూపాటి, టైమ్స్ ఇంట ర్నెట్ ప్రొడక్ట్ హెడ్ డా. నిశాంత్ స్తనాహ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు వివిధరంగాల పరిశోధ కులకు అనుసంధాన వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ, సైబర్ భద్రత, డేటా అనలిటిక్స్ రంగాల పురోగతి సమాజానికి మరింత భద్రత, సౌలభ్యాన్ని అంది స్తుందని అన్నారు. సదస్సులో 24 దేశాల నుంచి 1450 పరిశోధన పత్రాలు అందగా, వాటిలో 100 పత్రాలను ఎంపిక చేసి రెండు సంపుటాలుగా ప్రచురించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. సదస్సు సందర్భంగా ఐఆర్‌డిబిటి నుండి డా. రవి వడమాని, యుఎస్ఎలోని ఎస్‌జె ఎస్‌యూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. సప్తరుషి సేన్ గుప్తా, ఎన్ఐటి తిరుచిరాపల్లి నుండి డా. యు. శ్రీనివా సులు కీలక ప్రసంగాలు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఉత్తమ పరిశోధన పత్రాలకు పురస్కారాలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా. బి.చెన్నకేశవరావు మాట్లాడుతూ నిపుణుల పరిచయాలు, సంయుక్త కృషి వల్ల పరిశోధనలకు మరింత దిశా నిర్దేశం లభిస్తుందని అన్నారు.

## పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో గాయత్రీ మాలల పంపిణీ

**మెదక్ టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని మొదటి వార్డు ఔరంగాబాద్‌లో శ్రీమాణిక్యప్రభు మందిరంలో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీపౌర్ణమి, జంధ్యాలపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి కులబంధువులందరికీ గాయత్రీ మాలలు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఖీపౌర్ణమి సందర్భంగా గాయత్రీ మాలలు పంపిణీచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరము
రాఖీపౌర్ణమి పురస్కరించుకొని పద్మశాలికులబంధువులందరికీ గాయత్రీ మాలలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీ పండుగను పురస్కరించుకొని చిన్నశంకరంపేట మాజీ సర్పంచ్ కంజర్ల శంకరంప్ప మనుమడు ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ గత మూడురోజులుగా పట్టణమహిళలకు చీరలను అందిస్తున్నాడు. అమెరికా నుండి కొన్నినెలల క్రితం పట్టణానికివచ్చి అనేక సేవాకార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోని పురాతన ఆలయం అయిన సోమేశ్వరాలయం తవ్వకాలలో బయటపడిందని, ఆ ఆలయాన్ని తాతయ్యదగ్గరుండి అభి వృద్ధిచేశాడన్నారు. పట్టణాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్వామి, జాలరాము, శ్రీమాన్, లింగం, ప్రసాద్, నాగరాజు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

## నిండు కుండలా హుస్సేన్‌సాగర్

**హైదరాబాద్, ఆగస్టు 9,ప్రభాతవార్త:**

గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు హుస్సేన్‌సాగర్ నిండు కుండలా మారింది. ఎగువనుంచి పెద్ద ఎత్తున వరదనీరు హుస్సేన్‌సాగర్ చేరుకోవడంతో తూము గేట్లు ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. లోతట్టుప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**నారాయణఖేడ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన ఖేడ్ మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సంజీవన్‌రావుపేటకు చెందిన ఎంబరి రవి (34) శనివారం ఉదయం తన నివాసంలో ఉండగా అకస్మాతుగా గుండెపోటు వచ్చింది. దీంతో చికిత్సనిమిత్తం వెంటనే అతడిని కుటుంబీకులు ఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. ఈసంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వినోత్సవం



యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

**ఝరాసంగం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బి.రాఘవేంద్ర ఆధ్వర్యంలో నాయకులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు హన్మంతరావుపాటిల్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శంకర్‌పాటిల్, రాజుకుమార్‌స్వామి, సంగమేష్, షకీల్, ప్రకాశం, క్రిష్ణ, యూత్‌కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అన్సర్ ఇజ్రావులు, కార్యదర్శులు శివరాజ్, శ్రీనివాస్ అంబేద్కర్, అసెంబ్లీ కార్యదర్శులు మధు,సంగమేష్‌పాటిల్,సిహెచ్ దత్తు,ఇస్రాయిల్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ దినోత్సవం



యువజనకాంగ్రెస్ స్థాపన దినోత్సవం జరుపుకుంటున్న నాయకులు

**అల్లాదుర్గం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో భారత యువజన కాంగ్రెస్ స్థాపన దినోత్సవాన్ని శనివారం పట్టణంలోని పార్టీకార్యాలయంలో పార్టీజెండాను ఆవిష్కరించి మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కురుమ మహేష్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి యూత్‌కాంగ్రెస్ తనవంతు సహాయ సహకారాలు అందిస్తోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి వినయ్‌గౌడ్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షులు పృథ్వీసాగర్‌రెడ్డి, మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పిట్ల మహేష్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజా, టేక్మాల్, వట్టిపల్లి రేగోడ్ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేష్‌గౌడ్, వెంకట్‌రావుపాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, వట్టిపల్లి మండల మాజీ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీత ధారణ




పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీత ధారణచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో శనివారం రాఖీపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పద్మశాలిసంఘం అధ్యక్షులు తడుక నాగభూషణం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీసాయినగర్‌కాలనీలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో శ్రీమార్కండేయ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నర్సిములు, గోవర్దన్, విజయ్, వీరేశం, వెంకటేష్, లక్ష్మణ్, విఠల్, హరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
ఫొటో/సిద్దిపేట-4 :

## యూత్‌కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తాం

**-మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాజు**



యూత్‌కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌సర్కారు పేదలకోసం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి, మండలంలో యూత్‌కాంగ్రెస్‌ను మరింత బలోపేతంచేసి రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌జెండాను ఎగరవేయడానికి సైనికుల్లా ముందుకు సాగుతామని మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు అన్నారు. మండలకేంద్రంలో శనివారం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షులు గుండ మహేష్ ఆధ్వర్యంలో 65వ యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యూత్‌కాంగ్రెస్ పార్టీజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యువతకు పెద్దపీట వేస్తుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్‌సర్కార్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు.
కార్యక్రమంలో పార్టీనాయకులు లింగపల్లి శ్రీనివాస్, లింగపల్లి కనకరాజు, కొయ్యడ రాజమణిశ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య, ఎక్కలదేవి మల్లికార్జున్, ఉప్పల వంశీకృష్ణ, పుట్ట నరసిం హులు, అకుల సంపత్, మాట్ల మురళి, చంద్రమౌళి, పొన్నం సతీష్, ఈగ కనకరాజు, పుట్ట రమేష్, గోదాల నవీన్, లింగంపల్లి బాలనర్సయ్య, అనిల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీపండగతో కిక్కిరిసిన ఆర్టీసి బస్టాండు

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
సోదరులకు రాఖీలు కట్టేందుకు అత్తారింటి నుంచి, పట్టణ ప్రాంతాలకు వలసవెళ్లినవారు స్వగ్రామాలకు చేరుకోవడంతో మండల కేంద్రమైన చౌటకూరు ఆర్టీసి బస్టాండు మహిళలతో కిక్కిరిసిపోయింది. రాఖీ పండగను పురస్కరించుకుని తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు చేసేందుకు చౌటకూరు నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు, ఆయా ప్రాంతాలనుంచి చౌటకూరులో తమపుట్టింటికి మహిళలు చేరుకునేందుకు ఆర్టీసి బస్సులో రావడంతో ఆర్టీసిబస్సుల్లో సందడి నెలకొంది. గ్రామాలకు మహిళలు వస్తారని తెలిసినా ఆర్టీసి అధికారులు రాఖీ పూర్ణిమను పురస్కరించుకుని ప్రత్యేకబస్సులు నడపకపోవడం పట్ల మహిళలు ఒకింత అసహనానికి గురయ్యారు. లగ్జరీ బస్సుల్లో ముందుగానే రిజర్వేషన్లు పూర్తవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

# అయ్యా.. మా పట్టణం అభివృద్ధి చేయండి

**-కోట్లు కేటాయించిన అభివృద్ధికి నోచని నారాయణఖేడ్ పట్టణం**
**-రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నారాయణఖేడ్ ప్రజానీకం**



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**నారాయణఖేడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంతో పాటు అనేక గ్రామాల్లో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని శనివారం మున్సిపల్ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో పలు కాలనీలు సర్వే చేసి సువర్ణ థియేటర్ రోడ్డుపై సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మున్సిపల్ పట్టణంలో వివిధకాలనీల్లో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై వర్షపునీళ్లు, మురికి నీళ్లు వెళ్లడానికి దారిలేక రోడ్లమీదనే నిలవడంతో వాహనాలు వెళ్తున్న క్రమంలో రోడ్డుపై ప్రజలు ఇతర పనులకోసం పట్టణాల్లో నడుచుకుంటూ తిరిగేటప్పుడు మురికినీళ్లు బురదజిమ్మడం జరుగుతుంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీల్లో గతంలో మోరీలు చిన్నగా కట్టడంతో కాలనీలు పెరిగిపోవడంతో వర్షం పడ్డ క్రమంలో నీళ్లు మోరి పైనుండి పారుతూ ఇళ్లలోకి మురికినీళ్లు వెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నారు. రూ.20కోట్లు శాంక్షన్ అయినా మోరీలు, రోడ్లు ఎందుకు వేయడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే రాజీవ్‌చౌక్ మెయిన్‌రోడ్డు కూడా మరమ్మతులు చేయించకుండా కంకర వేస్తున్నారు తప్ప, పర్మినెంట్ సొల్యూషన్ కోసం పనులు చేయడం లేదు. అలాగే సేవాలాల్‌చౌక్ నుండి గాంధీవిగ్రహం వరకు బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరైనాయని చెప్పి పనులుప్రారంభించి కంకరవరకే పరిమితమైన రోడ్డు బైపాస్ అభివృద్ధి చెందుతుంది. కాని రోడ్డుసమస్య ఇప్పటివరకు పరిష్కారం చేయడంలో పాలకులు ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా రోడ్లు, మోరీలు బాగు చేయాలని లేనియెడల ప్రజల్ని ఐక్యంచేసి పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటారి నర్సింలు, గణపతి, మైపాల్, విజయ్, రఘు తదితరులు ఉన్నారు.

## మానవ సంబంధాలను ఏకంచేసే గొప్ప పండుగ రాఖీపండుగ

**-మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్**



రాయపోల్‌లో ఫారుఖ్ హుస్సేన్‌కు రాఖీకడుతున్న దృశ్యం

**రాయపోల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
సోదరసోదరీమణుల మధ్య ఆత్మీయతా అనుబంధం పెంచేదే ఈరాఖీపండుగ అని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం రాయపోల్ మండలకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పలువురు ఆడపడుచులు ఫరూక్ హుస్సేన్‌కు రాఖీకట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్పపండుగ అని అన్నారు. బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

## మాట్లాడేముందు నోరు అదుపులో పెట్టుకోవాలి

**-ఇష్టానుసారంగా వ్యాఖ్యలుచేస్తే చూస్తూ ఉరుకోం**
**-సిద్దిపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడేముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఇష్టానుసారంగా వ్యాఖ్యలుచేస్తే చూస్తూ ఉరుకోమని సిద్దిపేటపట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) హెచ్చరించారు. శనివారం ఆయన సిద్దిపేటలో విలేకరులతోమాట్లాడారు. మంత్రులు దామోదర రాజనరసింహ, వివేక్‌వెంకటస్వామి, కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలను విమర్శించే కనీస నైతికహక్కు లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం పర్సంటేజీలు, అవినీతికి పాల్పడిన చరిత్ర ఆ పార్టీ నాయకులకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్‌పార్టీ నాయకులుచేసిన అవినీతి మూలంగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దరిద్రంగా మారిందన్నారు. 10యేళ్ల బిఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయంచేసిన ఘనత ఆపార్టీ నాయకులకే దక్కుతుందన్నారు.
మంత్రులతోపాటు జగ్గారెడ్డిపైచేసిన అనుచిత వ్యాఖ్య లను వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల సిద్దిపేటకు ఎప్పుడు వచ్చినా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీనాయకులు మధు, గయాజుద్దీన్, హర్షద్‌హుస్సేన్, బాబా, పట్టిపల్లి రాజిరెడ్డి, ఫయాజ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్‌లో రక్షాబంధన్ వేడుకలు

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
సరస్వతి శిశు మందిర్ సదాశివపేట్ పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానాచార్యులు తమ్మలి సంగమేశ్వర్ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి మాత ముందు రక్షలను పెట్టి ఆరక్షలను ప్రతి బాలిక, బాలుడికి నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనందరం పాఠశాలకు దేశానికి రక్ష అంటూ ఒకరికొకరు రాఖీలను కట్టించారు. సదాశివపేట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు సాయినాథ్ దంపతుల పరివారానికి, పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి, జ్యోతిర్మయి హాస్పిటల్లో రామకృష్ణ, గౌతమి, సిబ్బందికి, ఫైర్ స్టేషన్ యాజమాన్యానికి, పోలీస్ స్టేషన్లో సిఐ, ఎస్ఐ, సిబ్బంది, వారితోపాటు ఖైదీలకు రక్షణ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో పాటు ఆచార్య బృందం ప్రధానాచార్యులు సంగమేశ్వర్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ఈసందర్భంగా శిశు మందిర్ ప్రధానాచార్యులు సదాశివపేట, పరిసరాల ప్రాంత ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీమంత్రి కెటిఆర్‌కు రాఖీకట్టిన కార్పొరేటర్



మాజీమంత్రి కెటిఆర్‌కు రాఖీకడుతున్న కార్పొరేటర్ సింధూ


**రామచంద్రాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
మాజీమంత్రి కల్వకుంట్ల తారాక రామారావుకు రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని నందినగర్‌లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి రాఖీకట్టి మిఠాయితో నోటిని తీపిచేశారు. రాఖీపండగ విశిష్టతను ఈసందర్భంగా మాజీమంత్రి తారక రామారావు, కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి వివరించారు.

## దళిత మంత్రులపై మొసలికన్నీరు

**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**దుబ్బాక, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
దళిత మంత్రులపై మొసలి కన్నీరు కారుస్తూ, సామాన్యుడినైన నాపై విషం కక్కే ద్వంద విధానాలు మానుకొవాలని చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శనివారం మీడియా సమావేశంలో బక్కి వెంకటయ్య మాట్లాడుతూ దళిత మంత్రులపై ఆరోపణలను ఖండిస్తూ, మొసలికన్నీరు కారుస్తూ, సామాన్యుడినైన, రాజ్యాంగబద్ధ పదవిలో వున్న నాపై విషంకక్కడం దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి అలవాటుగా మారిందని, ఇది భావ్యం కాదన్నారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ పనితీరునుచూసి ముఖ్యమంత్రి, బాగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారని, చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మాత్రం కమిషన్‌పనితీరు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి రేషన్‌కార్డుల పంపిణీలో, జిల్లా సమీక్షలో అలాగే గవర్నర్ పర్యటనలో కమిషన్ చైర్మన్‌గా పాల్గొన్న విషయాన్ని మరిచిపోయి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనలో పాల్గొనడాన్ని భూతద్దంలో చూపడం తగదన్నారు. రాష్ట్ర ఎసీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవిలో ఉండి బడుగు,బలహీనవర్గాల కోసం ప్రతినిత్యంశ్రమిస్తున్న నాపైనిందమోపడం సరికాదని హెచ్చరించారు. చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భాష, పదజాలం వల్ల తనతండ్రి, మాగురువు ముత్యం రెడ్డి ఆత్మ క్షోభిస్తుందన్నారు. దళితులజోలికివస్తే ఊరుకోనని హితవుపలికారు.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన ఉష బెహన్




ఎమ్మెల్యే మాణిక్‌రావుకు రాఖీకడుతున్న ఓంశాంతి ప్రతినిధి ఉష బెహన్

**జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, పార్టీ నాయకులు నామ రవికిరణ్‌లకు ఓంశాంతి ప్రతినిధి ఉష బహెన్ రాఖీలుకట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు, జీవనోపాధికి పట్టణప్రాంతాలకు వెళ్లినవారు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద స్నేహితులు ఒకరికొకరు రాఖీలుకట్టుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర బిజెపి ఎంపిలు ఒత్తిడి చేయాలి

**-సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్**



బస్టాండ్ ఆవరణలో నిరసన తెలుపుతున్న సిపిఎంపార్టీ నాయకులు

**దుబ్బాక, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర బిజెపి ఎంపిలు ఒత్తిడి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ డిమాండ్ చేశారు. దుబ్బాక మండలకేంద్రంలో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలుకోసం బస్టాండ్ ఆవరణలో నిరసనకార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకోసం పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్రప్రభుత్వం ఆమోదం చేసేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపిలు ఒత్తిడి తీసుకురావాలని లేకుంటే బిసిలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు పాసై గవర్నర్‌కు పంపిన ఆమోదం తెలపకుండా నాన్చుడు ధోరణి అవలంబించడం సరైనది కాదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిప్రభుత్వం బిసిరిజర్వేషన్ల అమలుకు, సామాజిక న్యాయానికి, కులగణనకు, సంపూర్ణ వ్యతిరేకమని రాజ్యాంగానికి కూడా వ్యతిరేకమైన పార్టీ బిజెపి అని విమర్శించారు. మనువాద రాజకీయాలు చేస్తూ 42శాతం బిసి రిజర్వేషన్లలో ముస్లింలను సాకుగాచూపి అడ్డుకుంటున్నారని విమర్శించారు. బిసి రిజర్వేషన్లలో హిందువులు కూడా ఉంటారనే దానిని గుర్తించడంలేదని ఎద్దేవాచేశారు. బిజెపిపార్టీ ద్వంద్వవైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై గవర్నర్ న్యాయ పరిశోధనల పేరుతో కావాలనే బిల్లును పక్కకు పెట్టారని విమర్శించారు. కేంద్ర బిజెపిప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదానికి పెడితే ఏ పార్టీవ్యతిరేకిస్తుందో బయటపడుతుందని అన్నారు. రాజ్యాంగంలో కులాల ప్రస్తావనేలేదని వెనుకబడిన సామాజిక తరగతుల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలనే ప్రస్తావన మాత్రమే ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపిప్రభుత్వం తెలంగాణ బిసిల పట్ల వివక్ష మానుకొని 42శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి బిసిలు తగినబుద్ధి చెప్పడానికి సిద్ధపడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎంపార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, నాయకులు సాజిద్, మహేష్, శ్రీనివాస్, ఎల్లారం రవి, రాజు, నర్సింలు, శ్రీనివాస్, సలీం పాల్గొన్నారు.

## మాజీమంత్రికి రాఖీలు కట్టిన సోదరీమణులు

**జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రాఖీపండగను శనివారం పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో మాజీమంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌కు సోదరీమణులు ఆయన నివాసానికి చేరకుని రాఖీలుకట్టి ఆశీస్సులు అందించి నోటిని తీపిచేశారు.

## ఘనంగా ఆదీవాసి దినోత్సవం

**-ఆటపాటలతో విద్యార్థుల సందడి**



ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఎస్టిగురుకుల విద్యార్థినులు

**సిర్గాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని సిర్గాపూర్ ఎస్టి గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు గిరిజన మహిళల వేషధారణతో నిర్వహించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఆదీవాసీల నృత్యాలుచేస్తూ సంప్రదాయబద్ధమైన ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ దినోత్సవాన్ని దిగ్విజయంగా జరుపుకున్నారు. ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

## వర్షపునీటి నిలువలను తొలగించిన దేవేందర్‌యాదవ్



రోడ్లలో నిలిచిన నీటినిల్వలను తొలగిస్తున్న దేవేందర్‌యాదవ్

**నర్సాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గల గోకుల్‌నగర్ వెంకటేశ్వరకాలనీలో శనివారం ఉదయం కురిసిన భారీవర్షానికి కాలనీలో ఎక్కడికక్కడ వర్షపునీరు నిలవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈవిషయం తెలుసుకున్న గోకుల్‌నగర్ కాలనీ యువనాయకులు ఆశన్నగారి దేవేందర్‌యాదవ్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న వర్షపునీటి నిలువలను చూసి వెంటనే తనసొంత జెసిబి సహాయంతో కాలనీలో అడ్డంగా ఉన్న మట్టికట్టలను తొలగించి నిలువనీరు సజావుగా వెళ్లేందుకు జెసిబితో కాల్వను తవ్వించి నిల్వనీరును కాల్వద్వారా పంపించడంతో ఊపిరిపీల్చుకున్న కాలనీవాసులు ఇందుకు దేవేందర్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ అధ్వర్యంలో రక్షాబంధన్



సిపిఐ కార్యవర్గ సభ్యులకు రాఖీకడుతున్న మహిళానాయకురాలు

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రాఖీపండుగ సందర్భంగా సిపిఐ పార్టీకార్యాలయంలో రాఖీపండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యవర్గసభ్యులకు, ఎం.తాజుద్దీన్ షఫీలకు రాఖీకడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం మండలనాయకురాలు బూజమ్మ రాఖీకట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.తాజుద్దీన్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు పెట్టిందిపేరు రాఖీపండగ. ఈపండుగతో అందరికీ మంచిజరగాలన్నారు. సుఖశాంతులతో ఉండాలని, అందరూ సమాజంలో అన్నదమ్ములవలె కలసిమెలసిమెలగాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడలని కోరారు. ఈకార్యక్రమంలో ఎండి.ముస్తఫా, పూలమ్మ, బిపాషా, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థులకు వైద్యారోగ్యమంత్రి ఆర్థికసహాయం

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
అనారోగ్యం కారణంగా జూలై 13న కానరాని లోకాలకు చేరిపోయిన మండలపరిధిలోని హున్నాపూర్‌కు చెందిన దళిత ఉద్యమ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు కుమారులకు (వైద్యవిద్యను అందుకుంటున్న) రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆందచేశారు. కృష్ణంరాజు మృతి చెందినట్లు తెలుసుకున్న మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ, తనయ త్రిషతో కలిసి జూలై 31న హున్నాపూర్‌కు చేరుకుని కృష్ణంరాజు కుటుంబసభ్యులను పరామర్శించినవిషయం పాఠకులకు విదితమే. కుటుంబసభ్యులను ఆదుకునేందుకు హైద్రాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యవిద్యను అందుకుంటున్న లెనిన్‌రాజ్, స్టాలిన్‌రాజ్‌లకు శుక్రవారం 50వేలరూపాయలు అందించిఆదుకున్నారు. కుటుంబసభ్యులకు అండగా ఉంటానని, క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని వైద్యవిద్యార్థులకు మంత్రి సూచించారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం

**-దేవి రవీందర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవి రవీందర్

**గజ్వేల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
దుబ్బాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకోమని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్ అన్నారు. శనివారం గజ్వేల్‌పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండుసార్లు పార్లమెంట్‌సభ్యునిగా, ప్రస్తుతం దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసమస్యలపై పోరాడుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, యువజన నాయకుడు గొడుగు స్వామి, కో-ఆప్షన్ సభ్యుడు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.